ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
29 ఏప్రిల్
2025







## బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాష్ ను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం హైదరాబాద్ లో బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయ ప్రకాష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం క్షేత్ర లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు

## జనగామలో టిఆర్ఎస్ నాయకుడు ఆత్మహత్య

### ఉరి వేసుకొని ప్రవీణ్ మృతి

### జనగామ ఎమ్మెల్యే ఎమ్మెల్యే డా. పల్లా పరామర్శ





జనగామ ఏప్రిల్ 28 (రోమింగ్ న్యూస్): వరంగల్లో కెసిఆర్ సభ జరిగిన తెల్లవారిజనగామ పట్టణ కేంద్రంలోని ధర్మకంచకు చెందిన బిఆర్ఎస్ పార్టీలో చెరుకైన నాయకుడు పానుగంటి ప్రవీణ్ సోమవారం ఉదయం ఉరి వేసుకొని మృతి చెందారు. దీంతో ఒక్కసారిగా జిల్లా పార్టీ నాయకుల్లో విషాదంతో పాటు విస్మయం వ్యక్తం అవుతుంది. పార్టీ పట్ల వీరాభిమానాన్ని ప్రదర్శించే ప్రవీణ్ ఆత్మవిశ్వాసంతో కనిపించేది కానీ ఇలా ఎందుకు ఆకస్మాత్తుగా ఉరివేసుకొని చావాల్సి వచ్చిందో అర్థం కావట్లేదు అంటూ సన్నిహితులు పేర్కొంటున్నారు. అది కూడా గులాబీ రంగు పార్టీ కండువాతో ఉరివేసుకొని టిఆర్ఎస్ పార్టీ పట్ల ఆయనకున్న అభిమానాన్ని చావులో కూడా చాటుకున్నారు . మృతుడు ప్రవీణ్ కు భార్య సువార్త తోపాటు ఇద్దరు బిడ్డల్లో పెద్ద పాప కాగా రెండవ సంతానం అబ్బాయి. ప్రవీణ్ భార్య సువార్త13వ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేసి కొద్ది తేడా ఒక్క ఓటు తేడాతో ఓడిపోయిన సంఘటనతో ఎలాగైనా మళ్ళీ రాజకీయాల్లో గెలిచి తీరాలనే పట్టుదలతో పార్టీకి అంకితం అవుతూ అనేక కార్యక్రమాల్లో ప్రవీణ్ పాల్గొనేవాడు. ఇలాంటి చురుకైన నాయకుడు అర్ధాంతరంగా ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం పట్ల ఆయన స్నేహితులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఆత్మహత్యకు గల అసలైన కారణాలు ఇంకా తెలియలేదు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కారణమేదైనా సరే కానీ సమస్యల పరిష్కారానికి ఆత్మహత్య పరిష్కారం కాదు అన్న నగ్న సత్యాన్ని పదిమందికి ధైర్యం చెప్పాల్సిన వారు కూడా ఆత్మవిశ్వాసం కోల్పోతూ చిన్నచిన్న సమస్యలకే తల్లడిల్లి పోతూ అర్ధాంతరంగా జీవితాలు ముగించడం ఆత్మహత్యలు చేసుకోవడం చాలా విచారకరం. యువతలో పెరుగుతున్న నైరాశాన్ని తొలగిస్తూ వారిలో నిజమైన ఆత్మవిశ్వాసాన్ని నింపే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది . ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు వెంటనే అక్కడికి చేరుకొని మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రవీణ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్ల పరామర్శించి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

## వాహనాలు అడ్డుకోవడం దారుణం

### అధికారుల తీరుపై మండిపడ్డ పెద్ది



**హన్మకొండ,ఏప్రిల్ 28 :** హన్మకొండ జిల్లా అధికారులపై నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆదివారం బిఆర్ఎస్ సభకు వచ్చే వాహనాలను అడ్డుకున్న ఆర్టిఎ అధికారులు తీరు సిగ్గు మాలిన చర్య అని ఆయన ఆరోపించారు. నా లాంటి వాడు అక్కడ ఉంటే బట్టలు ఊడతీసి కొట్టేవాణ్ని అని ఆయన వ్యాఖ్యానించారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ప్రవర్తించారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు తొత్తు లాగా పోలీసులు వ్యవహరించారని ఆయన మండిపడ్డారు, ప్రజలను కావాలనే భారీకేట్లు- పెట్టి అడ్డుకున్నారని, నిన్న బీఆర్ఎస్ సభ వద్ద పోలీసులు అసలు డ్యూటీనే చేయలేదన్నారు పెద్ది సుదర్శన్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ సభకు సహకరిస్తామని చెప్పి పోలీసులు మా దగ్గర డబ్బులు తీసుకున్నారని, ఒక రాజకీయ పార్టీ నుండి మొట్టమొదటిసారిగా డబ్బులు తీసుకున్న చరిత్ర పోలీసులకే దక్కుతుందని తీవ్రంగా ఆరోపించారు. పోలీసులు కుట్రపూరితంగా సభను చెడగొట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.

# పసలేని ప్రసంగం.. ఊక దంపుడు ఉపన్యాసం

### కేసీఆర్ సభ పై కాంగ్రెస్ విసుర్లు

### మాయ మాటలు ఇక పనిచేయవు......



**కొడకండ్ల, రోమింగ్ న్యూస్:** రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, పాలనను నిర్వీర్యం చేసిన కేసీఆర్ మరోసారి బహిరంగంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారనీ కొడకండ్ల మండల కాంగ్రెస్ ఆరోపించింది పార్టీ అధికార ప్రతినిధి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశ గాని నాగరాజు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ జిల్లా కార్యదర్శి ధర్మరపు బిక్షపతి పట్టణ శాఖ అధ్యక్షులు మసురం రవీందర్ ల తో కలిసి సోమవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు ప్రజలు కేసీఆర్ బురిడిని తిప్పి కొట్టారన్నారు. సభలో వందల కోట్ల రుపాయలు ఖర్చు చచేసినా హాళ్లు ఖాళీగా కనిపించాయంటే ప్రజల గుండె ధ్వని ఏమిటో స్పష్టం అవుతోందన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పటికీ, కేసీఆర్ మాటలు మాత్రం ఇంకా హామీల మోతకే పరిమితమయ్యాయన్నారు నిరుద్యోగ భృతి ఇవ్వడం, ధరణిలో అక్రమాలను పై స్పందించకపోవడం డబుల్ బెడ్ రూంలు నిర్మించడం లాంటి వాగ్దానాల గురించి ఒక్కమాట మాట్లాడలేదు. "కాళేశ్వరం ముంపు కుంభకోణం గురించి ఒక్క మాటైనా చెప్పారా?", "రాష్ట్రంలో మిగిలిన అప్పులపై జవాబు చెప్పారా?" అంటూ వారు నిలదీశారు. ప్రజలు ఇప్పుడు "ఇంకా ఈ సభతో ప్రజలను మోసం చేయాలని చూస్తే, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని తిరస్కారమే ఎదురవుతుంది" వారన్నారు వరంగల్ గడ్డపై మీటింగ్ పెట్టారు అభివృద్ధి మాత్రం సిరిసిల్ల గజ్వేల్ సిద్దిపేటకు మీటింగ్ మాత్రం వరంగల్ లో పెట్టడం సిగ్గుచేటు అని వారన్నారు కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమాన్ని హేళన చేసి ఈరోజు లక్ష్మణ్ బాపూజీ పేరును ఎలా గుర్తు చేసుకుంటున్నారో ప్రజలు చూస్తున్నారన్నారు మిమ్మల్ని రాళ్లతో కొట్టే సమయానికి ఉద్యమాన్ని విద్యార్థులు కోదండరాం నెత్తిన వేసుకొని తెలంగాణ సాధించి రాళ్లదాడి నుండి మిమ్మల్ని తప్పించింది నిజం కాదా

తెలంగాణ పదాన్ని నాటి అసెంబ్లీలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచ్చరించిన ప్రణయ భాస్కర్ ఆనాడు చంద్రబాబు నాయుడు వ్యతిరేకిస్తే కేసీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నారు కదా ఎందుకు స్పందించలేదు

సకలజనుల సమ్మె సాగరహారం ట్యాంకుబండ్ ముట్టడి జరిగినప్పుడు బాష్పవాయువు గోళాలతో దాడులు జరిగినప్పుడు దెబ్బలు తిన్నది విద్యార్థులు కోదండరాం మరిమీరు ఎందుకు ఆ ఆ సభలలో కేసీఆర్ ఎందుకు పాల్గొనలేదు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ ను విలన్ అంటూ అబద్ధాలతో కాలం గడుపుతున్న కేసీఆర్ గారు తెలంగాణకు అతిపెద్ద విలన్ మీ కుటుంబమే ఆమరణ నిరాహార దీక్షను మీరు ఎన్ని రోజులు చేశారు మీరు చేసిన దీక్షకు కేంద్రం నుంచి దూతగా ఎవరు వచ్చి మీతో దీక్షను విరమింపజేశారు చెప్పండి మీరు చేసిన ఆమరణ నిరాహార దీక్ష తో పొట్టి శ్రీరాములు గారు చేసిన ఆమరణ నిరాహార దీక్షకు విలువ లేకుండా పోతుంది. భారీ అవినీతికి పాల్పడేందుకే స్కెచ్ వేసి ప్రాజెక్టులు నిర్మాణం చేసి కాంట్రాక్టు పనులను ఆంధ్రులకు అప్పగించి కోట్లు కొల్లగొట్టుకున్నది మీరు మీ కుటుంబం కాదా రైతుబంధు మల్లారెడ్డి వారికే ఉపాధి అయింది కంటి వెలుగు చెరువుల చేపల పంపిణీ గొర్రెల పంపిణీ కాంట్రాక్టులు తమ పార్టీ కార్యకర్తలకే కేటాయించి దోచుకున్నది మీరు కాదా గురుకులాలు కేజీ టు పేజీ ఏవి, ధర్నా చౌక్ లు ఎత్తివేసి ధర్నాలు మా పరిపాలనలో లేవంటే ఎట్లా సన్న వడ్లు పండించిన రైతులకు కింటాకు 500 చొప్పున బోనస్ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తుంది మీ కార్యకర్తలకు మీకు పండించిన పంటకు రాకపోతే చెప్పండి అధికారులతో జరిగిన తప్పిదాన్ని సవరించి మీకు బోనస్ అందే విధంగా చూస్తాం అంతేకానీ సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇవ్వడం లేదని మాయమాటలు చెబితే వినయ్ స్థితిలో రైతులు లేరన్న విషయాన్ని మీరు గ్రహించాలి కేసీఆర్ గారు మీ ప్రభుత్వ హయాంలో చేసిన కొద్దిపాటి పనులు ఒకే సంవత్సరంలో చేశారా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఐదు సంవత్సరాలు సమయం ఉంది అంచలవారిగాఐదేళ్లలో అన్ని పనులు పూర్తి చేసి రానున్న ఎన్నికల్లోకి వెళ్తాం మరొకసారి అధికారంలోకి వస్తాం అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తామని బాండ్ పేపర్లు రాసి ఇచ్చింది మీ బిజెపి పార్టీ మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఎక్కడ బాండ్ పేపర్లు ఇవ్వలేదు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తుంది ఆ విషయాన్ని మీరు గ్రహించాలి రుణమాఫీ రెండు లక్షల లోపు ఉన్నవారికి మాఫీ చేయడం జరిగింది మీకు గాని మీ పార్టీ నాయకులకు గాని మాఫీ కాకుంటే వివరాలు అధికారులకు ఇవ్వండి మాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారు మహిళల ఉచిత బస్సుపై మీరు చేసిన కామెంట్లు మహిళలను ఎంతగానో ఆవేదనకు గురి చేశాయి మహిళల ఉచిత ప్రయాణానికి బిఆర్ఎస్ వ్యతిరేకమా అనుకూలమా చెప్పండి గడిచిన అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బోల్తాపడ్డారని కేసీఆర్ అనడం విడ్డూరం బోల్తా పడింది ప్రజలు కాదు టిఆర్ఎస్ నాయకులే 100 ఎమ్మెల్యే స్థానాలు 16 ఎంపీ స్థానాలు గెలుస్తామని బోల్తా పడింది టిఆర్ఎస్ నాయకులు మాత్రమే ఉచిత కరెంటు కాంగ్రెస్ దే మిషన్ భగీరథ పూర్తి కాకుండానే ఓట్లు అడిగారు అధికారులను అడ్డుపెట్టుకొని రెండోసారి అధికారాన్ని చేపట్టారు ఈరోజు పోలీసులను అధికారులను నిందిస్తున్నారు హైడ్రా ఎన్ కన్వెన్షన్ కూల్చినందుకు మీకు ఎందుకు బాధ మీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పేరుతో భూములు అమ్మ లేదా మీరు భూములు అమితే ఒకరు కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మితే మరొక రూలా అభివృద్ధి పనుల కోసం నాడు చంద్రబాబు నాయుడు రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉండి భూమిలో అమ్మినవారే ఉస్మానియా యూనివర్సిటీ భూములు అమ్మకానికి పెసర పెట్టింది మీరు కాదా విద్యార్థులు తిరుగుబాటు చేస్తే తోకముడిచి వెళ్లలేదా యాదగిరిగుట్ట అభివృద్ధి వెనుక భూ రియల్ మాఫియా లేదా గుట్ట చుట్టుపక్కల 30వేల ఎకరాలకు పైగా భూములు మీ కుటుంబాలవి కావా మీ ప్రభుత్వ హాయంలో మంత్రివర్గ విస్తరణ చేసిన వెంటనే హరీష్ రావుకు ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు ఏడాది పాటు ఎందుకు వెయిటింగ్ లో పెట్టారు. ఈటెల రాజేందర్ ను పార్టీ నుంచి ఎందుకు గెంటివేశారు ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను ఎందుకు తొలగించారు. మీటింగ్ కు వస్తున్న ప్రైవేటు బస్సులను ప్రభుత్వం అడ్డుకొని నోటీసులు ఇస్తుందని చెప్పడం ఎంతవరకు సబబు రవాణా శాఖ ఆర్టీసీ సంస్థ బస్సులను ప్రభుత్వం మీ మీటింగుకు పంపించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసిన ఘనత ఒక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం ది మాత్రమే గత మీ ప్రభుత్వ హయాంలో తుక్కుగూడ రాహుల్ గాంధీ సమావేశానికి ఖమ్మం సమావేశాలకు బస్సులు అడుగుతే ఇవ్వకుండా ప్రైవేట్ బస్సులను రానివ్వకుండా ఇబ్బంది పెడితే ప్రజలే స్వచ్ఛందంగా సొంత వాహనాలలో వచ్చి మీకు బుద్ధి చెప్పింది నిజం కాదా పోలీసులు జనాలను అడ్డుకుంటున్నారని మాజీ మంత్రి దయాకర్ రావు పదేపదే మీటింగులో స్పందించడం సిగ్గుచేటు పోలీసులతో ఇతరుల సదస్సులు సమావేశాలను అడ్డుకున్న చరిత్ర దయాకర్ రావు నాడు టిఆర్ఎస్ పుట్టింది తెలంగాణ కోసం కాదు కేసీఆర్ టిఆర్ఎస్ ను పుట్టించింది రవాణా శాఖ మంత్రి పదవి కొరకు మాత్రమే నాటి చంద్రబాబు హయాంలో రవాణా శాఖ మంత్రి పదవి తిరిగి ఇవ్వలేదని పార్టీకి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రం సాధించాలని పేరుతో పార్టీని పెట్టింది నిజం కాదా మీ ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు కాంట్రాక్టర్లకు సర్పంచులకు ఏళ్ల తరబడి బిల్లులు ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేశారు చాలామంది సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటే ఒక్కరినైనా పరామర్శించార ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఖమ్మం జిల్లా నుంచి ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ గుంజుకున్నప్పుడు గత 15లుగా మౌనంగా ఉండి ఏం చేశారు ఎందుకు స్పందించలేదు ఎందుకు కేంద్రాన్ని నిలదీయలేదు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంట్రాక్టర్లతో కలిసి పడగొట్టాలని ప్రయత్నం చేస్తున్నట్లు బహిరంగంగా చెప్పిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పైన చర్యలు తీసుకోకపోగా ఎందుకు సమర్థిస్తున్నారు మీ సమంత ఉత్తుత్తదే మీ ప్రసంగంలో పసలేదు అందుకే ప్రజలు మధ్య మధ్యలో గొడవకు దిగారన్న విషయాన్ని మీరు గుర్తించండి కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులలో మృతి చెందిన వారికి మీరు మౌనం పాటించడాన్ని మేము స్వాగతిస్తున్నాం అలాగే ఎస్-ఎల్ బీసీ లో ప్రమాదం జరిగి గల్లంతయిన కార్మికుల పట్ల మీ స్పందన ఏమిటి మరణించిన కుటుంబాలకు ఎందుకు మౌనం పాటించలేదు 2018లో మీ ప్రభుత్వ హయాంలో కొండగట్టు వద్ద ఆర్టీసీ బస్సు బోల్తాపడి 63 మందికి పైగా చనిపోతే ఎందుకు మీరు పరామర్శించలేదు నిన్న జరిగిన సదస్సులో ఎందుకు మౌనం పాటించలేదు

సభ విజయవంతనికి సహకరించారని తక్కలపల్లి రవీందర్ రావు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గారి పేర్లు మాత్రమే చెప్పారు సభ విజయవంతంలో దయాకర్ రావు గారి పాత్ర లేదా మీ పార్టీ నుంచి వెళ్ళిపోతున్నట్లు దూరమవుతున్నట్లు మీకు ఏమైనా సమాచారం ఉందా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి పై ఓడిపోయి దిక్కుముక్కు లేక కొట్టుమిట్టడుతున్నాడు అందుకోసమే దయాకర్ రావు గారి పేరు ప్రస్తించలేదా

గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీ గౌరవ పరాజయానికి పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఒక సీటు కూడా రాకపోవడానికి కారణాలను ఈ సదస్సులో ఎందుకు విశ్లేషించలేదు మీరు ఒక్కసారి ఆత్మ విమర్శలు చేసుకోవాలని ఈ సందర్భంగా మేము కోరుచున్నాము ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరగాని క్రాంతి కుమార్ కుందూరుఅమరేందర్ రెడ్డి అందే యాకయ్య పసునూరి మధుసూదన్ బత్తులవెంకన్న అందే శ్రీవర్ణ గుంటుక తిరుపతమ్మ తిరుమనీ బిక్షం రాయపురం ఉప్పలయ్య గఫూర్ పాల్గొన్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

**నల్లగొండ,ఏప్రిల్ 28 :** జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది. అదృష్టవశాత్తు, ప్రాణ నష్టం జరగలేదు, కానీ ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. ఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ట్రయల్ రన్‌లో ఉండగానే ఇలాంటి ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## పహల్గాం దాడిపై అనుచిత పోస్ట్

### బోజ్‌పురి గాయనిపై కేసు నమోదు

**లక్నో,ఏప్రిల్ 28 :** ప్రపంచ నేతలు, ప్రపంచ పౌరులు పహల్గాం దాడిని నిర్ద్వందంగా ఖండిస్తుంటే, భోజ్‌పురి గాయని..నేహా సింగ్ రాథోడ్ మాత్రం భద్రతా వైఫలంయం అంటూ పోస్ట్ చేసింది. 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఇటీ-వలి పహల్గామ్ ఉగ్రవాద దాడి, ప్రభుత్వం, నిఘా, భద్రతా వైఫల్యం అని పేర్కొంటూ పోస్టులు పెట్టింది. దేశానికి తమ వంతు అండగా ఉండాల్సి భారత పౌరురాలు, గాయని అయి ఉండీ కూడా ఏ మాత్రం సిగ్గులేకుండా నిస్సిగ్గుగా మోడీ ప్రభుత్వంపై రాజకీయం చేస్తూ.. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. పహల్గాం దాడి పేరుతో ప్రధాని మోడీ ఇప్పుడు బీహార్‌లో ఓట్లు- అడుగుతారని ఆమె చేసిన వీడియోను పాకిస్తాన్ జర్నలిస్టుల బృందం నిర్వహిస్తున్న హ్యాండిల్ తిరిగి పోస్ట్ చేయడంతో లక్నోలోని హజ్రత్‌గంజ్‌లో నేహాపై కేసు నమోదైంది. ఈ గాయని గతంలో కూడా ఇలాంటి సోషల్ మీడియా తప్పుడు మాటలు, తప్పుడు పోస్టులు చేసి వివాదాల్లో చిక్కుకుంది. అయినా ఈమెకు తెలిసిరాక, మళ్లీ దేశం మీద తెగబడింది.

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

**హైదరాబాద్,ఏప్రిల్ 28 :** పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

